## కథ

# ఒంటరి స్నేహితుడు

◆ ధనరాజు జ్ఞానేశ్వర్ ◆

## ఉదయం పదిగంటల వేళ

ఉద్యోగస్తులు ఉద్యోగాలకి, విద్యార్థులు బళ్ళకీ వెళ్లడం వల్ల ఆ వీధంతా దాదాపు నిర్మానుష్యంగా ఉంది. అప్పుడప్పుడు వస్తున్న స్కూటర్ల చప్పుడ్తో, రిక్షా వాళ్ల అరుపులో ఆ వీధిని చైతన్యవంతం చేస్తున్నా, అదీ అంతంత మాత్రమే కాబట్టి, నిశ్శబ్దం ఎక్కువగా జీవిస్తుందా వీధిలో...

ఓ ముసలాయన... వయసు అరవై పైనే ఉంటుంది. అప్పుడప్పుడే తీక్షణతని ప్రదర్శిస్తున్న సూర్యుడి వేడిమికి తట్టుకోలేక, భుజం పైన వున్న కండువాతో ముఖాల్ని తడుముకుంటూ వీధి వెంటనడుస్తున్నాడు.

ఓ ఇంటి ప్రహరీని సమీపించి, దానిపై వున్న పాలరాతి 'నేం ప్లేటు' లోని ఇంటి నెంబరిని, తన వద్దగల నెంబరుతో ఓ మారు తనిఖీచేసుకున్నాడతడు. సరిగ్గా సరిపోవడంతో గేటు తెరవబోయాడు. ఎక్కడి నుండి వచ్చిందో ఆల్సేషియన్ డాగ్ 'భౌ... భౌ...' మంటూ అరుపు లంకించుకుంది. ఎడం వైపున వున్న 'బివేర్ ఆఫ్ ద డాగ్' అన్న సూచన అతను గమనించలేదు. క్షణంలో కంగారు పడిపోయాడతను. మళ్లీ తలుపు మూసే అవకాశం సైతం ఇవ్వడం లేదది. అంతగా అరుస్తుంది.

దాని అరుపులు వినబడి లోపలి నుండి వయసు మళ్లినావిడా "జిమ్మి" ఏమిటా అరుపులు..." అంటూ వచ్చింది.

దిక్కు తోచనట్టుగా... దిక్కులు చూస్తూ నిలుచున్నాడా ముసలాయన.

"ఎవరదీ..." అందావిడ ఆయన అవతలి వైపుకు మళ్లి వుండడంతో ఇవతల వైపుకి తిరిగాడతను. అలికిడి విని.

కుక్క అరుస్తూనే ఉంది. దాని గొడవ దానిదే!

అతనిని చూసి గుర్తుపట్టి "చక్రవర్తీ! నువ్వా..." అంది ఆశ్చర్యంగా. అతను కూడా ఆమెని చూసిన ఆనందంలో "బాగున్నావా కౌసల్యా!" అనడిగాడు.

"జిమ్మి ఊరుకో..." కుక్కనోమారు కసిరి... "రా లోపలకు రా చక్రవర్తీ..." అంటూ ఆహ్వానించింది.

అతను భయంగా కుక్క వంక చూసి, నవ్వుతూ... "రెండు నిముషాల్లో ప్రాణం తోడేసిందనుకో" అన్నాడు.

గేటు తెరుచుకుంటూ లోపలకు రాబోతే, అతనికి సహాయం చేసిందామె.

"అది సరే! ఈ వూరెప్పుడొచ్చావ్?" అడిగింది లోపలకు దారి తీస్తూ.

"ఈ మధ్యే! అయితే ఈసారి తిరిగి వెళ్లిపోవడానికి రాలేదు."

"మరి!"

"శాశ్వతంగా వుండిపోవడానికి వచ్చాను. ఆస్తి వంతా అమ్ముకుని" చెప్పాడాయన.

"అరే! విచిత్రం. నేనూ అంతే!" చెప్పిందావిడ.

ఇంటి వంక పరిశీలనగా చూస్తూ అన్నాడు చక్రవర్తి— "మీ పెద్ద కొడుకుదనుకుంటాను!"

తను కూడా ఆ ఇంటి వంక మమకారంగా చూస్తూ అంది కౌసల్య.

"నీకింకా మతిమరుపు తగ్గలేదు."

విచిత్రంగా ఆమె వంక చూశాడు చక్రవర్తి "కాదా?" అన్నట్టు.

"ఇది మా చిన్నాడిది. పెద్దాడు ఉంటున్నది హైదరాబాద్‌లో... ఇక్కడ కాదు."

చిన్నగా నవ్వాడాయన. "ఔనా! మరచిపోయాను."

ఇంతలో వారు ఇంటి ఆవరణలోకి చేరుకున్నారు.

బయట వసారా విశాలంగా ఉంది. అక్కడ నాలుగయిదు పేము కుర్చీలు వేసి వున్నాయి. మధ్యలో టీ పాయ్ . దాని మీద నాలుగైదు పాతవీ, కొత్తవీ కలిపి వారపత్రికలు.

వీస్తున్న చల్లగాలి సేదదీరుస్తున్నట్లుగా ఉంది.

కౌసల్య లోపలకు దారి తీస్తూ "రా కూర్చో!" అంది. చక్రవర్తినుద్దేశించి. చేతికర్ర మూలకి చేర్చి తాను పేము కుర్చీలో కూర్చున్నాడతను. లోపలకి వెళ్తూ— "ఏం తీసుకుంటావు? కాఫీయా, టీయా?" అడిగింది.

"రెండూ వద్దు... కాసిన్ని మంచి నీళ్ళు..." చెప్పాడాయన నవ్వుతూ.

"ఏం మారలేదు చక్రవర్తీ నువ్వు" నవ్వుతూ అని — రెండూ తేను. అలాగని నువ్వు చెప్పింది కూడా తేను" అంటూ లోపలికి వెళ్ళింది.

అయిదు నిముషాల్లో రెండు మజ్జిగ గ్లాసుల్తో వచ్చింది.

అంతవరకు వారపత్రిక తిరగేస్తున్న అతను ఆమె రాకతో, వీక్లీని టీపాయ్ మీదకు నెడుతూ అన్నాడు— "అయితే నువ్వు నీ చిన్న కుమారుడి ఇంట్లో వుంటున్నావన్నమాట" గ్లాసందుకుంటూ.

"అయితే నువ్వు నీ పెద్ద కుమారుడితో వుంటున్నావన్నమాట" ఆ మాట నవ్వింది. చాలా నిర్మలంగా.

"నువ్వూ మారలేదు కౌసల్యా! మాటకు మాట మార్చి చెప్పడం నీకలవాటేగా!" తిరిగి నవ్వాడాయన.

"అంతేగా మరి!" మజ్జిగ తాగుతూ అంది కౌసల్య.

మజ్జిగ త్రాగడం పూర్తయ్యే వరకు ఎవ్వరూ మాట్లాడ లేదు. అది త్రాగి, అయిదు నిముషాలు గడిచాక.

"సరే మరి! నేను వెళ్ళొస్తాను. తిరిగి రేపో, మాపో మళ్ళీ కలుస్తాను" లేవబోతూ అన్నాడాయన.

"అయ్యో! అప్పుడే వెళతావా?" నిరాశగా అంది కౌసల్య.

"చూస్తున్నావుగా ఎండ ఎంత తీవ్రంగా ఉందో. ఇంకాసేపయితే, ఎండలో నడవలేను" అన్నాడాయన.

వారించలేదామె. కాని అతను ఇంకాసేపు వుండాలని మాత్రం మనసారా కోరుకుంది. బయటకు వెళ్ళి గేటు మూస్తూ— తన్ననుసరించి వస్తున్న కౌసల్య నుద్దేశించి అడిగాడు చక్రవర్తి.

"మీ అబ్బాయికి ఎంతమంది పిల్లలు..."

ఇద్దరు. ఒకమ్మాయి. ఒకబ్బాయి.

"అలాగా! సరే అయితే. రెండు రోజుల తర్వాత మళ్ళీ వస్తాను" వెనుదిరిగి వెళ్ళిపోయాడాయన.

◆◆◆

**ఇద్దరం ఒకే రకమైన పడవలో ప్రయాణం చేస్తున్నాం చక్రవర్తీ!**

◆◆◆

కౌసల్య, అతని రాక గురించి, కొడుకుతో గానీ, కోడలితో గానీ చెప్పలేదు, అతని రాకామెకెంత ఆనంద దాయకమో, కొడుక్కీ, కోడలికి అంత ప్రయోజన శూన్యం. అందుకే అతని గురించి చెప్పలేదు.

★ ★ ★

మూడు రోజుల తరువాత సరిగ్గా మునుపు కలుసుకున్న సమయానికే వచ్చాడు చక్రవర్తి.

ఈసారి కుక్క అతన్ని బెదిరించలేదు. కౌసల్య అతనికి రాకకోసం ఎదురుచూస్తూ గేటు వద్దే నిలుచుండడం వల్ల.

"ఎండలో ఎందుకు నిలబడ్డావు? వడదెబ్బ తగలగలదు" ముద్దుగా విసుక్కున్నాడు చక్రవర్తి.

"ఫరవాలేదు. నీ పలకరింపులో చల్లదనం ఉంది కాబట్టి, వడదెబ్బ నన్నేం చేయలేదు" సమాధానమిచ్చింది కౌసల్య.

కుర్చీలో కూర్చున్న తరువాత అడిగింది— "ఏం తీసుకుంటారు?"

"ఏమీ వద్దు" చెప్పాడు చక్రవర్తి.



**కథ**

## వాణిశ్రీ బదులు జయచిత్ర



హిందీలో విజయవంతమయిన 'బేటా' చిత్రాన్ని వెంకటేష్, మీనాలతో తెలుగులో నిర్మిస్తున్నారు. అయితే ఇందులో మరో ప్రధాన పాత్ర సవతితల్లి పాత్రలో వాణిశ్రీ అయితే బావుంటుందని నిర్మాత, దర్శకులు అనుకున్నారు. కాని చివరికి జయచిత్రను ఎంపిక చేశారు. దీని వెనుక కారణం ఏమంటే పారితోషికం విషయంలో వాణిశ్రీతో కుదరక అని పరిశ్రమలో అనుకుంటు న్నారు. జయచిత్రకు మాత్రం ఇది మరో టర్నింగ్. మాజీ నాయికలందరూ తల్లి, అత్త పాత్రలు వేస్తుంటే, జయచిత్రకు మాత్రం అంతగా అవకాశాలు రాలేదు. ఈ అవకాశంతో జయచిత్రకు వరుసగా అవకాశాలు వచ్చే అవకాశం ఉంది.

- నారాయణరాజు.

---

"అదెలా కుదురుతుంది? ఇంటికి వచ్చిన అతిథికి మర్యాద చెయ్యకపోవడం బాగుంటుందా?"

"ఇదిగో! ఈ వీధి పక్కనే అనుకుంటూ! మా అబ్బాయి వియ్యంకుల తాలూకు బంధువులున్నారు. వెళ్ళొస్తా!" చక్రవర్తి లేచాడు కోపంగా.

"అయ్యయ్యో! వెళ్ళకండి. ఊరికే అన్నాను. అతిథులు అని. మీరెందుకవుతారు అతిథులు. ఆత్మీయులవుతారు గానీ..." తన తప్పు ఒప్పుకుంది కౌసల్య.

"అలా అన్నావు బావుంది" కూర్చున్నాడు మళ్ళీ చక్రవర్తి.

తనే లోపలికి వెళ్లి కూల్ డ్రింక్స్ తీసుకు వచ్చింది.

"ఇప్పుడు చెప్పండి. మొన్న వచ్చినప్పుడు అసలు విషయాలు మాట్లాడుకోలేదు మనం" తీరిగ్గా బాసింపట్టు వేసుకు కూర్చుంది కౌసల్య.

"నిన్ను చూస్తే దిగులుగా వుంది కౌసల్యా!" భారంగా నిశ్వసిస్తూ అన్నాడు చక్రవర్తి. కౌసల్య విశాలమైన నుదుటిని చూస్తూ. ఆ నుదుటి మీద కుంకుమ బొట్టు లేకపోవడం గమనించి.

అది గ్రహించి— "ఇద్దరం ఒకేరకమైన పడవలో ప్రయాణిస్తున్నాం చక్రవర్తి. నా గురించి నువ్వు, నీ గురించి నేనూ బాధ పడడంలో వింతేమీ లేదు. ఆత్మీయులకి కాక మరెవరికుంటుందా బాధ."

"అదిసరే! మీ ఇంటి కోడలు లేదా! మొన్నో సారి వచ్చినప్పుడు కూడా కనిపించలేదు.

"లేదు! ఆమె కాలేజీలో లెక్చరర్. అబ్బాయి ఇంజనీర్" ఇద్దరూ ఉదయమే వెంట టిఫిన్ బాక్స్ తీసుకుని వెళతారు. తిరిగి సాయంత్రం ఆరవుతే గానీ రారు."

"అలాగా! మరి మీ మనవడు, మనవరాలు."

"వారిద్దరూ పెద్దాడి దగ్గర వుంటారు హైదరాబాద్‌లో. చదువుకోసం"

"అంటే— ఉదయం నుంచి సాయంత్రం దాకా నువ్వొంటరి దానవే నన్నమాట."

"అంతే కదా మరి!"

ఆ తరువాత కౌసల్య అడగడం ప్రారంభించింది.

"మీ అబ్బాయి..."

"గవర్నమెంటాఫీసులో సూపరింటెండెంట్. కోడలు ఇంటి పట్టునే ఉంటుంది. వాడికి ఇద్దరూ కూతుళ్ళే..." చెప్పాడు చక్రవర్తి.

"అలాగా! కోడలు బాగా చూసుకుంటుందా?" ఆరాగా అడిగింది.

తన ఆత్మీయుడికి ఎందులోనూ లోపం వుండకూడదన్న తాపత్రయం ఉందందులో.

"బాగానే చూసుకుంటుంది— ఎంత బాగా చూసుకున్నా మన మంచి తనమే మనకు శ్రీరామరక్ష" నిట్టూర్చాడు చక్రవర్తి.

ఆ నిట్టూర్పులో నిరాశ ఉంది. తిరిగి అడిగాడు.

"నీ కోడలు బాగా చూసుకుంటుందా?"

నవ్వుతూ అంది— "నా కోడలు నాకు కోడలు కాదు."

"మరి!"

రాక్షసి అంటుందేమోనని ఎదురుచూశాడు చక్రవర్తి. ఇంటి కోడళ్లంతా అలా ఉంటారని అతని ఊహ.

"నాకు తల్లి!" పూర్తి చేసింది కౌసల్య.

"ఎంత అదృష్టవంతురాలు!" మనసులో ఆనందించాడు చక్రవర్తి. "మరి పిల్లలో?"

"ఆణిముత్యాలు..."

"చాలా బావుంది. ఇక వస్తాను కౌసల్యా" లేచాడు చక్రవర్తి.

"అప్పుడేనా?"

"నువ్వొకసారి మా ఇంటికి రాకూడదూ?" ఆహ్వానించాడు ఆమెని. సమాధానం చెప్పకుండా.

"తప్పకుండా! అడ్రసివ్వు..." ఓ నోట్ బుక్ అందించింది కౌసల్య.

అడ్రస్ వ్రాసి— "ఎప్పుడొస్తావు?" అడిగాడు.

"ఉదయం పదిగంటలు దాటాక, రోజంతా నాకు తీరికే. రేపొస్తాను" చెప్పింది.

"సరే! నీ కోసం ఎదురుచూస్తాను" చెప్పి వెళ్ళిపోయాడు చక్రవర్తి.

★ ★ ★

నాలుగు రోజుల తరువాత గానీ తీరలేదు. కౌసల్యకి. ఆ మరుసటి రోజు హైదరాబాద్ నుండి మనవుడు, మనవరాలు రావడం వల్ల.

ఈ నాలుగు రోజుల్లో చక్రవర్తి రాకకోసం ఎంతగానో ఎదురు చూసిందామె. తను రాకపోవడం వల్ల, కారణాన్ని తెలుసుకోవడానికి, అతను వస్తాడేమోనని

రాలేదు!!!

ఐదవరోజు మనసు ఉండ బట్టలేక, తనే అడ్రస్ తీసుకుని బయలుదేరింది అతనికోసం.

మనవడు, మనవరాలు ఎంతగా బ్రతిమలాడినా చెప్పలేదు. తను ఎక్కడికి వెళ్తున్న సంగతి.

చక్రవర్తి అడ్రస్ తీసుకుని, సరాసరి అతని ఇంటికి చేరుకుంది.

ముంగిట్లో చక్రవర్తి కోడలు ఎదురైంది.

"చక్రవర్తి గారిల్లు..." మధ్యలోనే ఆగిపోయింది.

"ఇదే!... ఏంకావాలి మీకు? అడిగిందామె.

"చక్రవర్తి గారులేరా?"

కౌసల్య వంక తేరిపారా చూసిందామె. తెల్లని దుస్తులు, చేతిలో బుట్ట, వాటినిండా పండ్లు, నుదిటిని విభూతి బొట్టు, చేతికి బంగారం గాజులు, మెడలో బంగారు గొలుసు, కళ్ళలో మెరుస్తున్న శాంతం.

తమ బంధువర్గంలోని వ్యక్తి కాదని గ్రహించిందామె.

"మీరెవరు?" కౌసల్య ప్రశ్నకు సమాధానం చెప్పకుండ, ఎదురు ప్రశ్నించిందామె.

"చక్రవర్తిగారు నాకు తెలుసు. వారున్నారా? లేరా?"ఎదురు ప్రశ్నించింది.

ఎందుకు? ఏమయింది?" ఆదుర్దా, ఆందోళనగా అడిగింది కౌసల్య.

ఆమె ఆందోళన చూసి, విస్తుపోయిందామె— అంత భయందేనికో. హాస్పిటల్లో వున్నాడనగానే "మనసులో అనుకుని—" నాలుగు రోజులనుండి ఆయనకు జ్వరం. సివిల్ హాస్పిటల్లో చేర్పించారు వారికొడుకు" అంది.

★ ★ ★

ఉదయం టిఫిన్ చేస్తుండగా కొడుకుని అడిగింది కౌసల్య.

"అబ్బాయ్ ! నాకో వెయ్యి కావాల్రా!"

విసుగ్గా తల్లి వంక చూశాడతను. అంత డబ్బు ఆమెకెందుకన్నట్టు.

"చాలా అనవసరం లేని దెవరికి?" స్వగతంగా అనుకుని—"నీకు తెలియని దేముందమ్మా! అన్నయ్యకు ఈనెల పిల్లల కోసమని ఐదొందలు పంపావా? ఎల్.ఐ.సి ఈ నెలే కట్టాల్సిరావడంతో అసలు ఈనెల డబ్బే సరిపోలేదు." ఇక వాదించకుండా ఉండాలని, అక్కడి నుండి వెళ్ళిపోయాడతను.

మౌనంగా ఉండిపోయింది కౌసల్య..

"మీరు దుబారా చెయ్యరని నాకు బాగా తెలుసు. ఈ రోజు మధ్యాహ్నం బ్యాంక్ నుండి డ్రా చేసి, సాయంత్రం ఇస్తాను" చెప్పింది కోడలు.

చేతులెత్తి నమస్కరించాలనుకుంది కౌసల్య. కాని ఆ యుక్తిణమని తెలిసి, ఆపని చేయలేదు.

★ ★ ★

"నా కోసం ఎందుకింత శ్రమ తీసుకున్నావు కౌసల్యా!" ప్రయివేటు నర్సింగ్ హోంలో, బెడ్ మీద దిండుకి ఆనుకుని కూర్చుంటూ అడిగాడు చక్రవర్తి.

"భలే వాడివే! నీ కోసం నేనీ మాత్రం శ్రమ పడకూడదా?" బత్తాయి పళ్ళ రసం తీస్తూ అంది కౌసల్య.

"అదే! ఎందుకూ? అని నేను నీకేమవుతానని చెప్పు?" దిగులుగా అన్నాడు చక్రవర్తి.

"అవున్లే! నేను నీకేమీ కానని కోపం కదూ! పోనీలే. ఇది నా ఆత్మ తృప్తి కోసమనుకో! అదిసరే! మీ కోడలు ఎందుకు నీవంటే అలా పట్టనట్టుగా వుంటుంది. అసలు నువ్వు హాస్పిటల్లో వున్నావన్న స్పృహే లేదు ఆమెకి." అడిగింది కౌసల్య.

చిన్నగా నవ్వాడు చక్రవర్తి.

పావుగంట సేపు ఎవరి ఆలోచనల్లో వారున్నారు. తరువాత, ఆ విషయం మరిపించాలని, కౌసల్య అంది.

"నీకో శుభవార్త చక్రవర్తి. మా పెద్దాడి కూతురికి పెళ్ళి నిశ్చయమైంది. ఈ నెల పదిహేనున పెళ్ళి" చెప్పింది కౌసల్య.

"త్వరగా రా కౌసల్యా! అప్పటివరకు నేనొంటరిని. అవునూ, నీ మనవరాలి పెళ్ళికి ఏం ఏం తీసికేళుతున్నావు?" అడిగాడు చక్రవర్తి.

కౌసల్య వదనంలో మేఘచ్ఛాయలు ఆవరించాయి. "తనేం తీసికేళ్ళగలదు? బ్రతుకు కొడుకుల పంచన వెళ్ళదీస్తుందేకాని, తనకంటూ ఏదైనా ఆస్తి వుంటేగా? అదేమాట అంది అతనితో

"అలాగా! అందుకే కౌసల్యా! మనము ఆర్థికంగా ఏమైనా నిలబెట్టుకుంటేనే గానీ, మన పిల్లలు మనల్ని సక్రమంగా చూస్తారనుకోను."

"కావచ్చు! నాకి అది నా పిల్లలకు వర్తించదనుకుంటా చక్రవర్తీ. ఎందుకంటే. వారు డబ్బుతో ఆత్మీయుల్ని ముడిపెట్టరు కాబట్టి."

"ఉండమ్మ. నాకొడుకు, కోడలు అలా వున్నారని, లోకంలో అంతా అలా వుండాలని లేదుగా!" నిరాశగా అన్నాడు చక్రవర్తి.

★ ★ ★

"ఇదిగో—ఈగొలుసు చూడు కౌసల్యా! బావుందా?" చక్రవర్తి ఒక గొలుసు కౌసల్యచేతికందించాడు.

దానిని పరిశీలనగా చూసి తిరిగి ఇస్తూ—"కొత్తదనుకుంటా! బావుంది చక్రవర్తి ఎవరికీ నీ మనవరాలకేనా?" అడిగింది.

"ఊహ కాదు నీ మనవరాలికి రేపు పెళ్ళికి వెళతావుగా! నీ కానుకగా ఆ అమ్మాయి మెళ్ళో వేయి దీన్ని.

"ఎందుకిది అనవసరంగా నీకు ఖర్చు! అయినా నేను నిన్ను అడిగానా? ఇలా వేయించమని"

చిన్నబుచ్చుకున్నాడు చక్రవర్తి. "మరి నేను నిన్నడిగానా? నాకు సేవలు చేయమని? ఇదీ అంతే!"

"అది కాదు చక్రవర్తి! ఈ గొలుసు నీ కెక్కడిదీ? అనెవరైనా అడిగితే, నేంనేం సమాధానం చెప్పుకోను.

"మీ ఆయన, తన పెద్దమనవరాలికి పెళ్ళి కానుకగా దీన్నట్టే వుంచిపొయాడని చెప్పు. ●

## వ్యక్తిత్వం



ఆషికీ సూపర్ హిట్ అయిన తరువాత 'రాహుల్ రాయ్' తన ఇమేజ్ ని నిలబెట్టుకోటానికి చాలా ప్రయత్నం చేసేవాడు. ఒకసారి షూటింగ్ కోసం హిల్ స్టేషన్ కి వెళ్ళాడు. అక్కడ ఒక వయసు మళ్ళిన స్త్రీ అతనిని కలసి తన చిన్న తమ్ముడు ఆ దగ్గరలో ఉన్న బోర్డింగ్ స్కూల్లో చదువుతున్నాడని, అతనికి రాహుల్ అంటే పంచప్రాణాలనీ, ఒకసారి అతనికి కనిపిస్తే వాడు ఆనందంతో మంచి మార్కులు తెచ్చుకుంటాడని చెప్పిందట. వెంటనే రాహుల్ ఆమెను తన కారులో ఎక్కించుకొని ఆ బోర్డు స్కూలు కు వెళ్ళడు. ఆ కుర్రాడు మంచి మార్కులతో పాసయ్యాడో లేదో కానీ రాహుల్ తన వ్యక్తిత్వపు పరీక్షలు నెగ్గాడని చెప్పవచ్చు!